**LEARN TO SPEAK ENGLISH**

A Unique Correspondence course in 'English and English Conversation' for those who Aspire to rise higher in their career, Business and Social Life. Ask for free Prospectus.

Secretary
**ROYAL INSTITUTE OF ENGLISH,**
4-16-116, 2nd Line, Bharat Pet,
GUNTUR-522 007.

ఉచితము! ఉచితము!

**తెల్ల మచ్చలు**

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మం మామూలు రంగు పొందును. ప్రచారం నిమిత్తం ఒక సీసా మందు ఉచితంగా పంప బడును. వెంటనే వ్రాయండి.

Krishna Chandra Vaidaya (AJ)
P. o Katri Sarai (GAYA) INDI

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

**తెల్ల వెంట్రుకలు**

మా ఆయుర్వేద చికిత్స మీ వెంట్రుకలు తెల్లబడకుండా ఆపుతుంది. మరియు తెల్లని వెంట్రుకలను నల్లగా మారుస్తుంది. 20-9-80 వరకు ఒక సీసా ఉచితం. అటు పిమ్మట ఒక సీసా ధర రు. 14/- 3 సీసాలు రు. 39/- ఇంగ్లీషులో ఇప్పుడే మీ ఆర్డరు పంపండి.

HIND CHIKITSALAYA (B. H. 25)
P.o. Katri Sarai (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్ఖలనము లకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700. 1010.

SUVARNA

నేను కొన్న చీరలో అప్సరసలా అగు పిస్తున్న శ్రీమతి. "ఏమిటలా చూస్తు న్నారు!" అంది.

"ఈ చీర కట్టుకో నన్నావుగా!" నా ఆశ్చర్యానికి కారణం నా నోటి నుండి ప్రశ్న రూపంలో వెలువడే లోపే శ్రీమతి నుండి జవాబొచ్చింది.

"ఇవాళ పక్కింటి పార్వతితో ఓ కొత్త సినిమా మాట్నీ కెళ్ళేను. అందులో నా అభిమాన తార జయ.... అచ్చం యిలాంటి చీరే కట్టింది."

"ఆడవారి మాటలకూ అర్థాలే వేరులే!" అన్నారెవరో.

నేనంటాను: "ఆడవారి చేష్టలకూ అర్థాలే లేవులే!"

## బ్రతుకం

జీవితం ఒక అలల జలధి!
జీవనం ఒక వలల పరిధి!

ఆ అలల్లో యెడా పెడా!
ఆ వలల్లో చెడా మడా!

వలు చేపలూ పడవచ్చు!
తెలి ముత్యాలూ పడవచ్చు!

నత్తగుల లూ తగలొచ్చు!
ఉత్తిగుల్లలూ మిగలొచ్చు!

—డాక్టర్ వడ్లమూడి
గోపాలకృష్ణయ్య

# ప్రజాసేవ



## వై.పార్థసారథి

సుబ్బారావు బస్ స్టాండ్‌లో నిలబడి చుట్టూ చూశాడు. తమ ఊరి వాళ్ళెవరూ కనపడలేదు. అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. బస్సులన్నీ "ప్రజా సేవయే మా కర్తవ్యం" అన్న బోర్డులు తగిలించుకొని నిలబడి వున్నాయి - వెళుతూ ఉన్నాయి.

జేబుల్లో చేతులు పెట్టి మళ్ళీ వెతికి వచ్చిన చిల్లరంతా లెక్క చూశాడు. సరిగ్గా రూపాయి ఇరవై పైసలే ఉన్నాయి. తమ ఊరు వెళ్ళాలంటే ఇంకా పావలా కావాలి. అప్పటి వరకు వెధవ ఖర్చు చేసినందుకు తనని తానే తిట్టుకొన్నాడు సుబ్బారావు. అతని ఆలోచనల్ని ఛేదిస్తూ బస్సు వచ్చింది.

అందరితోపాటు బస్సు ఎక్కేడు. తమ ఊరికంటే ముందు ఊరైన కోటగిరిలో దిగి లెఫ్ట్, రైట్ కొడదామని ఆలోచించి ఓ మీసాలాయన ప్రక్కన కూర్చున్నాడు. కండక్టరొచ్చి బుంగ మీసాలాయన దగ్గర రూపాయిన్నర తీసుకొని రూపాయి టిక్కెట్టిచ్చి గారవళ్ళు బైటపెట్టి "పంటనుంచొస్తున్నానని చెప్పండి" అన్నాడు. మీసాలాయన తలూపి రూపాయి టిక్కెట్టు జేబులో పెట్టుకొన్నాడు. సుబ్బారావు కళ్ళు మెరిసాయి! కండక్టరుతో 'కోటగిరి' అని ఓ ఫోజుకొట్టి ఓ రూపాయిచ్చాడు. కండక్టరు యిచ్చిన టిక్కెట్టు జేబులో పెట్టుకొని మనసులో బాధంతా వెళ్ళిపోగా హాయిగా కూర్చున్నాడు. ప్రజాసేవ చేయడానికి బస్సు కదిలింది.

బస్సు కోటగిరి చేరింది. దిగేవాళ్ళంతా దిగారు. సుబ్బారావు మాత్రం దిగలేదు. ఎలా గుర్తుంచుకున్నాడో కండక్టరు అడిగాడు "సార్ మీరు ఇక్కడివరకే టిక్కెట్టు తీసుకొన్నారుగదా" అని.

ఎవరో పిచ్చివాణ్ని చూసినట్టు ఫోజు పెట్టిన సుబ్బారావు "చాలు చాల్లేవయ్యా! నా దగ్గర రూపాయిన్నర తీసుకొని రూపాయి టిక్కెట్టుకోసి పంట నుంచొస్తున్నామని చెప్పమని ఇంకా మాట్లాడతన్నావ్" అన్నాడు గట్టిగా.

మీసాలాయనతోబాటు మరికొందరు సుబ్బారావుకు సపోర్టుగా "మా తాన (దగ్గర) కూడా రూపాయ్యాతాన తీసోక్కొని రూపాయి టిక్కెట్టు ఇచ్చినావు గదనే" అంటూ లేచారు.

అన్ని తలలూ కండక్టరు వైపే చూడసాగాయి. "అంతే లెండి. అంతే అంతే— నేనే పొరపడ్డాను" అనుకుంటూ వెళ్ళిపోయాడు కండక్టరు. బస్సు గమ్యం చేరింది.

ప్రజాసేవ చేసే ఇలాటి బస్సులు చిర కాలం క్షేమంగా వుండాలని కోరుతూ సుబ్బారావు బస్సు దిగేడు.